# కాలేజీ జీవితం

సున్నభారతి



"వేణూ! కాలేజీకి టైమవుతుంది. త్వరగా తయారవు!" అన్నాడు రఘు పుస్తకాలు సర్దుకుంటూ!

"నేను ఈరోజు కాలేజీకి రావటంలేదు." తాపీగా సమాధానంచెప్పాడు వేణు.

"ఎందుకని?"

"ఈరోజు "చూడలేని ఆడది" పిక్చర్ విడుదల. కొత్త పిక్చర్ విడుదలరోజే, చూడటం నాకలవాటని నీకు తెల్సుగా!"

"వేణూ! నువ్విలా, వారానికి రెండు రోజులు కాలేజి మానేశావంటే, నేను నీతో కల్పివుండను. రేపే ఈగది ఖాళీచేసి వెళ్ళిపోతాను." కోపంగా అన్నాడు రఘు.

"ఒరేయ్ రఘూ! ఈ ఒక్కరోజుకు నా మాటవిను. కొత్త నటీ, నటులతో తీసిన కలర్ పిక్చర్. నూతనతార, అద్భుతంగా నటించిందట. అలాంటి మంచి పిక్చర్! విడుదలవుతున్న రోజు కూడా, కాలేజీ ఏమిటిరా!" విసుగ్గా అన్నాడు వేణు.

"మన తెలుగులో, ఒక సామెతవుంది. పండగ పూట గూడా, పాతమొగుడేనా! అని అలావుంది నీ వ్యవహారం. పిక్చర్‌కు ఆదివారం నాడు వెళ్లవచ్చు. నేనూ వస్తాను. ఈరోజు కాలేజీకి వెళదాంరా!"

"ఏమిటి! నువ్వు సినిమాకొస్తావా? సూర్యుడు తూర్పు దిక్కునే ఉదయిస్తున్నాడా? అని అనుమానంగావుంది. పరవాలేదు. నువ్వూ, మనిషిగా మారుతున్నావు." నవ్వుతూ అన్నాడు వేణు.

"కాలేజికి వస్తున్నావా? లేదా?"

"సరే! నీకోసం పిక్చర్ ప్రోగ్రాం కాన్సిల్ చేసుకుని కాలేజికి వస్తాను."

"త్వరగా తయారవు!"

• • •

వేణు, రఘు ఒక వూరివాళ్ళు. చిన్ననాటి నుంచీ, ప్రాణస్నేహితులు. ఇరువురూ, బి. ఏ. రెండవ సంవత్సరము చదువుతున్నారు. వాళ్ళిద్దరూ, ప్రాణస్నేహితులయినా, వాళ్ల అభిప్రాయాలు మాత్రం, ఏ విషయంలోనూ, ఏకీభవించవు.

రఘు ది మధ్యతరగతి కుటుంబం. వేణు, లక్షాధికారి రామారావుగారి ఏకైక సంతానం. వేణుకు చదువుకంటే సినిమాలూ, స్నేహితులతో షికార్లు, ముఖ్యంగా, అమ్మాయిలను ఏడిపించడం అతని హాబీ!

రఘు తన చదువేమో, తనేమో అన్నట్టుంటాడు. అతని స్నేహితులు అతని కిచ్చిన బిరుదు పుస్తకాల పురుగు

ఆరోజు, వేణూ అతని మిత్రబృందం కబుర్లు చెప్పుకుంటూ, కాలేజీ నుంచి వస్తున్నారు.

అదే కాలేజీలోనే చదువుతూంది రాధ. రాధకు కాలేజీ అబ్బాయిలిచ్చిన బిరుదు "కాలేజీ బ్యూటీ!" అని. అమ్మాయిలందరూ అందగత్తెననే అహంకారము, గర్విష్టి అంటారు. రాధ ఎవరితోనూ మాటాడదు. ఏ విషయమన్నా పట్టించుకోదు. ఆమెకి పిల్లలందరి మాటలూ. పట్టించుకునే తీరికా, ఓపికా లేదు. ఆమె లక్ష్యం ఒకటే! పగలనకా, రాత్రనకా తనకోసం ఎన్నోవిధాలా కష్టపడుతున్న తన తల్లిని సుఖపెట్టాలి. కాలేజీ నుంచి రాగానే, వాళ్ళమ్మ కుట్టివుంచిన బట్టలకు గుండీలు కుట్టటం, ఇంటిపనులలో సహాయపడటం అంతే!

వీళ్ళకు కొద్దిగజాల దూరంలో ముందు నడుస్తుంది రాధ. పిల్లమాటలూ, నవ్వులూ రాధకు వినిపిస్తూనే వున్నాయి

"ఒరేయ్ వేణూ! కాలేజి బ్యూటీ రాధరా! అబ్బ! ఏం అందం! హంసలాంటి ఆ నడకా, పిరుదులమీద నాట్యమాడుతున్న నల్లతాచు లాంటి ఆ జడ" అన్నాడు నానాటికి పెరిగిపోతున్న నాగరికతకు, ప్రతిరూపంగా ఒక్క తోక తప్ప మిగతా అలంకరణ అంతా, కోతిని పోలినట్టువున్న బుచ్చిబాబు.

"అవునురా! అది మన కాలేజీకే, అందాని తెచ్చింది. ఆమె కాలేజికి రానిరోజు, ఎన్ని వందలమంది వున్నా, ఏదో వెలితిగానే వుంటుంది" అన్నాడు తను నాగేశ్వరరావు అంతటి హీరో కావాలని కలలు కనే, శేఖర్ పోజుపెట్టి.

"వేణూ! అమ్మాయిల నందరినీ అల్లరి పెడతావు. క్యాలేజీ బ్యూటీ అయిన రాధ జోలికి పోవేరా! చెంప పగులుతుందని భయమా?" అన్నాడు బి. ఏ. రెండుసార్లు

ఫెయిలయి మూడో సంవత్సరం చదువుతున్న అనంతపద్మనాభప్రసాద్. ప్రతిమాటా అతడు రాజబాబును అనుకరిస్తూవుంటాడు.

వీళ్ళందరి మాటలతో, వేణు రెచ్చిపోయి వీళ్లను వదలి, వేగంగా నడుస్తూ రాధను సమీపించాడు రాధను రాసుకుంటూ నడిచాడు.

కోపంగా చూసింది రాధ, వేణువైపు.

"అబ్బ! కోపంలో మీరెంత అందంగా వున్నారండీ!" అన్నాడు చిలిపిగా నవ్వుతూ వేణు

"మిస్టర్! ఇలా ఆడపిల్లలవెంట పడటానికి సిగ్గులేదూ?" అంది కోపంగా రాధ.

"సిగ్గెందుకండీ" హాస్యంగా అన్నాడు వేణు

"నీకు మాటలతో చెపితే, లాభంలేదా?"

"ఒక్కటిచ్చి, ఒక్కసారి నీవాణ్ణి చేసుకో!" అంటూ పాడటం మొదలు పెట్టాడు వేణు

చేసేదిలేక, కోపాన్ని తగ్గించుకుని అతని అల్లరి భరిస్తూనే ఇల్లుచేరింది రాధ.

* * *

అలా, అలా, కావాలని సరదాకోసం కాలేజీ బ్యూటీ అయిన రాధతో పరిచయాన్ని పెంచుకున్నాడు. అలాగే స్నేహితులతో పందెం వేసి నీరజతోనూ, రత్నతోనూ స్నేహాన్ని పెంచుకున్నాడు వేణు.

లక్షాధికారికొడుకు అందగాడు. నేర్పుగా, చలాకీగా మాట్లాడే అతని మాటలు సులభంగానే, అమ్మాయిల నాకట్టు

## కాలేజీ జీవితం

కుంటాయి. అలా అమ్మాయిలతో తిరగటం అతని హాబీ!

కానీ, ఇతని సరదాలను, హాబీలను తెలుసుకోలేని రాధ, వేణు మనస్తత్వాన్ని అర్థం చేసుకోకముందే, అతని నటననూ, మోసాన్ని తెలుసుకోలేక అతనికి మనసిచ్చింది అతని జీవిత భాగస్వామిగా కావాలని ఆశపడింది

వేణూ! ప్రతి అమ్మాయితోనూ, ప్రవర్తించేతీరు నేను నీవాణ్ణే! అన్నట్టుండేది

వేణును కాబోయే భర్తగా వూహించుకునే, అప్పుడప్పుడు అతనితో సినిమాలకూ, అతని గదికీ వస్తుండేది

రాధ అమ్మగారు, రాధకు తెలియకుండానే తన తమ్ముణ్ణి శలవు పెట్టించి పిలిపించింది అతనికి రాధను ఇవ్వాలని ఆమె కోరిక అతను తాలూకా ఆఫీసులో గుమస్తాగా పని చేస్తుంటాడు అతనికి రాధ అంటే ఎంతో యిష్టం అక్క లెటరు వ్రాయగానే, శలవు పెట్టి వచ్చాడు. వచ్చి రెండురోజు లవుతుంది పెళ్ళి విషయంలో రాధను వత్తిడి చేస్తున్నారు వాళ్ళమ్మగారు రాధ, వేణును ప్రేమించిన విషయం తానుగా అమ్మకు చెప్పలేక, వేణూ ద్వారానే చెప్పించాలనుకుంది. కాలేజి వదలగానే, వేణు రూమ్‌కు వచ్చింది గదిలో నుంచి మాటలు వినరావటంతో, అలాగే గుమ్మం ప్రక్క నిల్చుండి పోయింది

"వేణూ! నామాటవిను! నీ హాబీని మార్చుకో! ఎవరినయినా నీ మనస్సుకు నచ్చిన అమ్మాయిని ప్రేమించి పెళ్ళిచేసుకో మిగతావాళ్ళ జోలికి పోకు! వాళ్ళందరికీ, నీ మీద ఆశలు పెంచుకునే అవకాశాన్ని కల్పించకు"

రఘుమాటలకు పెద్దగా నవ్వాడు వేణు.

"రఘూ! నువ్వు వెయ్యి సంవత్సరాల క్రితం పుట్టవలసిన వాడివిరా! పరిచయమయిన ప్రతి అమ్మాయినీ చేసుకోమంటే ఎలాగరా! అలా అయితే, నేను ఈ కాలపు కృష్ణున్ని కావాలి"

"వాళ్ళతో షికార్లకూ, సినిమాలకూ తిరగటమెందుకు?" కోపంగా అన్నాడు రఘు.

"రఘూ! ఇది కాలేజిలైఫ్! హాయిగా, ఆనందంగా, చీకూ, చింతా లేకుండా, మనం గడపగలిగేది ఈ కాలేజిలైఫ్‌లోనేరా! ఇలాంటి ఎంజాయ్‌మెంట్ వుండే లైఫ్ మనకు మరి జీవితంలో రాదు. తర్వాత ఏముంటుందిరా! ఆర్థికమైన ఇబ్బందులూ, చంటిపిల్లల రోగాలూ, శ్రీమతి సాధింపులూ, ఇవేగా మనకు జీవితంలో మిగిలేవి! ప్రతిరోజూ, పండుగలా గడపగలిగేది ఈ కాలేజిలైఫ్‌లోనే! అందినంత ఆనందాన్ని అనుభవించటమే!"

"వేణూ! నీవాదన సరి అయినదికాదు."


"రఘూ! అదొకసరదా! అంతే! జీవితం అనుభవించటం తెలియాలిరా! అమ్మాయిలతో స్నేహం అదొక సరదాగా వుంటుంది."

"వేణూ! మనం వున్నది అమెరికాలో కాదు. నా మాట విను రాధ చాలా అందంగా వుంటుంది నిన్ను ప్రేమిస్తుంది. నువ్వూ ప్రేమిస్తున్నావు రాధను పెళ్ళి చేసుకుని, హాబీలను మార్చుకో! నీ అలవాట్లు మంచివికావు"

"ఏమిటిరా ఆ మతిలేనివాగుడు? రాధ అంతస్తు ఏమిటి? మన అంతస్తు ఏమిటి? కాలేజీకి రావటానికి మంచి చీరయినాలేని ఆ నిరుపేద రాధను నేను పెళ్ళిచేసుకోవటమా? ఇంపాజిబిల్! నీతో వాదించే తీరిక నాకు లేదు అప్పరలో నీరజ నాకోసం ఎదురు చూస్తూ వుంటుంది. నేను వెళ్ళాలి."

అతను బయటకు వస్తాడని, అతని ముఖం చూడటానికి కూడా ఇష్టంలేక, రాధ త్వరగా నడుస్తూ రోడ్డుమీదకు వచ్చింది

రాధ వెళ్ళటం రఘు చూశాడు [illegible]






దీర్ఘరోగులకు ఉత్తమ సిద్ధ వైద్యం!



హస ప్రయోగం, అంగరంచిన్నదై ఎవసరకాయమందు అసంతృప్తి బత్తిసప్పము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు పోస్టు ద్వారా కూడా వైద్యం చేయ ఎడును వరబీజం (బుడ్డ), మూత్ర వ్యాధులు, ఆపరేషన్ లేకండ రండి

డా దేవర, ఫోన్ 551, మార్వాడి గుడివద్ద, తెనాలి,
బ్రాంచి 9-డి, శివాజీ స్ట్రీట్, మద్రాసు—17

మీకు సంతానం లేదా ?



ఆపరేషన్, యితర వైద్య చికిత్సలచె నిరాశ చెందిన సోదరీమణు లనేకులు మా సలహాలచే సంతాన వంతులయి యిచ్చిన యోగ్యతా పత్రములు గలవు స్త్రీ పురుష వంధ్యాదోష నివారణ నిపుణులు

ఉచిత వివరములకు

శ్రీ నాగార్జున మూలిక కుటీరం

రైల్వే స్టేషన్ వద్ద, రామాలయం వీధి,
తెనాలి - 2.

మాటలు రాధ విన్నదని వూహించాడు ఇప్పటి కయినా నిజం తెలుసుకుని రాధ మనస్సు మార్చుకుంటుందని రఘు సంతోషించాడు

* * *

రాధ హృదయంలో అగ్నిగోళాలు బ్రద్దలవుతున్నాయి వేణు అన్న ఒక్కొక్క మాట సమ్మెటపోటులా, రాధ హృదయాన్ని తాకుతున్నాయి కాలేజీ జీవితం అంటే, అతని అభిప్రాయం, అతని మాటల ద్వారా విన్న రాధకు అతను తనను పెళ్లి చేసుకుంటాడనే నమ్మకం పూర్తిగా పోయింది అతనికి తనలాంటివాళ్ళు ఎంతమందో! వేణును మనస్ఫూర్తిగా ప్రేమించిన నేను, ఆ స్థానంలో మామయ్యను వూహించలేను మనస్సులేని ఆ కాపురం నేను చెయ్యలేను అలా ప్రతినిముషం చిత్రహింసపడుతూ బ్రతికేకంటే, ఒక్కసారిగా చావటం మంచిది. నేను బ్రతికున్నా వేణునుమరిచి మామూలుమనిషిగా బ్రతకలేను అందుకే నేను బ్రతకగూడదు

ఒక నిశ్చయానికి వచ్చిన దానిలా, ఇల్లంతా వెతికి స్లీపింగ్ పిల్స్ బాటిల్ తెచ్చింది రాధ అమ్మగార్కి గుండెజబ్బు ప్రతి రాత్రి స్లీపింగ్ పిల్స్ వాడుతుంది వేణును విడిచి బ్రతకలేననుకున్న రాధ చేతికొచ్చినన్ని స్లీపింగ్ పిల్స్ వేసుకుంది తనకోసం ఎన్నోబాధలు భరించి, తన సుఖంకోసం కొవ్వొత్తిలా కరిగిపోయిన తల్లి పాదాలకు కడసారిగా నమస్కరించింది. తనగదిలోకెళ్లి పడుకుంది

కొద్దినిముషాలు వేణూ చిరునవ్వు చిందే ముఖం కనులముందు ప్రత్యక్షమయింది. అతను అన్నమాటలు కొన్ని నిముషాలు రాధలో మారుమ్రోగాయి మనస్సు మొద్దుబారింది. కొన్ని గంటలలో, కాలేజీ బ్యూటీ రాధ శాశ్వతంగా కళ్ళు మూసింది.

* * *

"ఏమిటి రఘూ! ప్రతిరోజూ, ఎనిమిది గంటలకే కాలేజికెళ్ళటానికి తయారయ్యేవాడివి ఇంకా అలాగే వున్నావేం ?"

"ఏమిటిరా! మాట్లాడవు ?"

రఘు, వేణుకు సమాధానం చెప్పలేదు అతని కళ్ళు వర్షిస్తున్నాయి.

"ఎందుకురా! ఏడుస్తావు ? డబ్బుపంపలేమని ఇంటిదగ్గరనుంచి లెటరు వచ్చిందా ? అంత మాత్రానికే, ఏడవాలంట్రా నేను లేనూ?" అన్నాడు వేణు

"ఈరోజు కాలేజీ లేదు" ముక్తసరిగా అన్నాడు రఘు.

"ఏమిటి విశేషం మినిష్టరు ఎవర్తైనా హఠాత్తుగా చనిపోయాడా?" అన్నాడు వేణు.

"కాలేజి బ్యూటి రాధ నిద్రమాత్రలు మింగి, ఆత్మహత్య చేసుకుంది అందుకని కాలేజీకి శెలవు"

"వాట్! రాధ చచ్చిపోయిందా ?"

"రాధ చచ్చిపోలేదురా! నువ్వు బలవంతంగా చంపావు బ్రతుకుమీద ఆశను చంపి, బలవంతంగా చనిపోయేలా చేసావు."

"ఏమిటి రఘూ! నువ్వనేది ?"

"అవును వేణూ! నిన్న, నువ్వు, నాతో మన గదిలో అన్న మాటలు రాధ వింది రాధ నీకోసం వచ్చివుంటుంది నీ మాటలు విని, నిన్ను కలుసుకోవాల్సిన అవసరం లేక వెళ్ళిపోయుంటుంది అందుకే ఇలా జరిగింది."

"నేను ఆత్మహత్య చేసుకోమన్నానా ? రాధను నేనేం అన్నాను ?" ఆశ్చర్యంగా ప్రశ్నించాడు వేణు

"ఆత్మహత్య ఎందుకు చేసుకుందో, అర్థంగాకుండా వుంది" అన్నాడు వేణు.

"నీలాంటి వాళ్ళకు అర్థం కాదురా! అమ్మాయిలంటే ఆటబొమ్మ లనుకున్నావు ఆ బొమ్మలతో, నీ ఇష్టమొచ్చిన రీతిగా ఆడుకున్నావు ఒక అమాయకురాలి నూరేళ్ళ జీవితాన్ని, మొగ్గ ప్రాయంలోనే తుంచివేశావు నీ దుర్మార్గా లన్నిటికీ, కాలేజీ లైఫ్ అనే అందమైన పేరు పెట్టుకున్నావు." ఆవేశంగా అన్నాడు రఘు.



వేణు మాట్లాడకుండా, రఘు ముఖం లోకి చూస్తూ కూర్చున్నాడు.

"వేణూ! నువ్వు రాధతో, కొన్ని గంటల కంపెనీ కోసం, నీ హాబీ కోసం నువ్వు స్నేహాన్ని పెంచుకున్నావు. కానీ, ఆ అమాయకురాలు, నిన్ను మనస్ఫూర్తిగా నమ్మి నీకు తన మనస్సర్పించింది నీ చుట్టూ ఎన్నో ఆశలు అల్లుకుంది నిన్న నీ మాటల ద్వారా నీ అసలు రూపాన్ని తెలుసుకుంది గోముఖ వ్యాఘ్రం లాంటి, నీ నిజరూపానికి భయపడి, ఈ ప్రపంచాన్నుంచే పారిపోయింది. నీ మీద ఆశను చంపుకోలేక, తన బ్రతుకు మీదనే తీపి చంపుకుంది. నిన్ను పొందలేని తన జీవితాన్ని గురించి వూహించలేక, ఈ ప్రపంచాన్నే వదలిపోయింది నీ సరదాలకి, నీ హాబీలకూ, రాధ బలైపోయిందిరా! నేనెంతచెప్పినా నువ్వు వినిపించుకోలేదు."

"వేణూ! అమ్మాయిలూ, అబ్బాయిలూ ఒకే కాలేజికి వస్తారు. ఒకే కాలేజీలో చదివే మనం ఒక తల్లి పిల్లల్లా వుండిపోవాలిగాని, మానవత్వాన్ని మరిచిపోయి, పశువుల్లా ప్రవర్తించి, ఇలాంటి రాక్షస కృత్యాలు చెయ్యటమేనా కాలేజిలైఫ్ అంటే? కాలేజి లైఫ్ అంటే అర్థం నువ్వనుకునేదికాదురా.

"సమ్మె అంటే, ముందుంటావు. ఎందుకు? రాజకీయ నాయకులువేసే ఎత్తుల్లో పందెపు పావులుగా, నలిగిపోవటానికి అంతేగా? నువ్వు నిరుద్యోగి వయితే, ఈ నాయకులు, విద్యార్థుల జీవితాలను తమ కీర్తిదాహానికి వాడుకునే ఈ నాయకులు ఒక్కరైనా నీకు బ్రతుకుతెరువు కల్పిస్తారా? మాట్లాడవేంరా? మనిషిగా పుట్టినందుకు, మనిషిగా బ్రతకాలిగానీ పశువులా మారకూడదురా! ఎన్నో ఆశలతో, తన కూతురు భవిష్యత్ కోసం, యంత్రంలా శ్రమించిన రాధ తల్లినిగురించి ఒక్కసారి ఆలోచించరా! నీకోసం తన జీవితాన్ని బలిచేసిన, ఆ ప్రేమమూర్తి రాధను గురించి ఒక్కసారి ఆలోచించరా!" ఆలోచించవలసిన అవసరం నీకేమిటి? ఇదిఅనుభవించవలసినకాలేజిలైఫ్"

రఘు మాటలు వింటూ, చైతన్య రహితునిలా కూర్చున్న వేణు కళ్లవెంట రెండు కన్నీటి చుక్కలు టప, టప రాలాయి.

"వేణూ! ఇప్పుడు రెండు కన్నీటిబొట్లు రాల్చినంత మాత్రాన చనిపోయిన రాధ తిరిగి వస్తుందా? ఆ తల్లి హృదయం శాంతిస్తుందా?" ఆవేదనగా అన్నాడు రఘు.

రఘు ప్రశ్నలకు సమాధానం చెప్పలేక పోయాడు వేణు తను సరదా అనుకునేవన్నీ, భయంకర నిజాలుగా కన్పిస్తుంటే, సూటిగా, రఘు ముఖంలోకి చూడలేక తలదించుకున్నాడు పశ్చాత్తాపం అనే అగ్ని అతని హృదయాన్ని దహించివేస్తుంటే, బాధగా కళ్ళుమూసుకున్నాడు వేణు


## మూడు వందలు లేక నాలుగు వందలతో కుటీర పరిశ్రమ

జీవితానికి కావలసిన అత్యవసరమైన వస్తువుల ధరల పెరుగుదల మూలంగా బీద, మధ్యతరగతి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు ప్రస్తుత వృత్తితోపాటు సహాయకారిగా మరోపని ప్రారంభం చేయనిదే జీవితాన్ని నెట్టుకురావడం కష్టం. తెలుగుభాషలో రెండు పుస్తకాలు పబ్లిషర్స్ ప్రచురణ చేసి మార్గం చూపారు కుటీర పరిశ్రమలద్వారా ఏ విధంగా లాభాలు పొందునదీ వివరంగా ఇవ్వబడినది స్త్రీలు, పిల్లలు ఈ పరిశ్రమలను తేలికగా నడపగలరు ముడి సరుకు, మెషినరీల వివరములున్నవి పుస్తకం పేరు "ఆధునాతన కుటీర పరిశ్రమలు" పేజీలు 640 వెల రు 23/- "అన్ని చేతిపనులు" పేజీలు 464 వెల రు 20/- సరికొత్త కుటీర పరిశ్రమ ఇంగ్లీషు 20/— డిటర్జంట్ పౌడరుతో కలిపిన సోపు హిందీ (Hindi) 20 00 పోస్టేజి రు 4—00

Cottage Industry (PWT-10) P.B 1262, Near Red Fort and SubhashMarg, Behind Recruiting office, **DELHI-6**, Phone 262835